# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 20, ఆగస్టు 2026




## విద్యార్థుల జీవితాల్లో
# వెలుగు నింపేది విద్య మాత్రమే

★ మంత్రి వివేక్ వెంకట స్వామి, ఎంపీ వంశీకృష్ణ

చెన్నూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపేది తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసేది విద్య మాత్రమేనని మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.1.45 కోట్ల వ్యయంతో చేపట్టిన రెనోవేషన్ పనులు పూర్తికావడంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో విద్యకు మొట్టమొదటి ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యా రంగం అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్య వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ కాకా వెంకటస్వామి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యతోనే మన జీవితాలను మెరుగుపరుచుకోవచ్చని, విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంత్రి వివేక్ వెంకటస్వామి విశాఖ చారిటబుల్ ట్రస్ట్

మిగతా 2లో..

## ఏజెన్సీ బంద్ సంపూర్ణం..



2లో..

– ఆసిఫాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:

గనుల మూసివేత ప్రభావిత ప్రాంతాలలో

# పరిరక్షణ చర్యలు చేపట్టాలి

✳ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

నస్పూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త



బొగ్గు గనుల మూసివేతతో ప్రభావితమయ్యే ప్రాంతాల పరిరక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా గల కోల్ ఇండియా, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్, ఇతర బొగ్గు సంస్థలు, సింగరేణి ప్రభావిత జిల్లాలకు చెందిన జిల్లా కలెక్టర్లు, సంబంధిత నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనుల మూసివేత ప్రభావాలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ గనులను మూసివేసే సమయంలో పర్యావరణ పరిరక్షణపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, గనుల మూసివేత అనంతరం పరిసర ప్రాంతాలపై పడే ప్రభావాన్ని తగ్గించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గనుల మూసివేత కారణంగా ప్రభావితమయ్యే పరిసర గ్రామాల ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడం, జీవనోపాధిని మెరుగుపరచడం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై కార్యాచరణ మిగతా 2లో..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

ఆసిఫాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :





నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడత ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, పురపాలక సంఘాల కమిషనర్లతో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో పురోగతి, 2వ విడత జాబితాపై జూం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో జిల్లాలో 8851 ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా 1100 ఇండ్ల పనులు ప్రారంభం కాలేదని, ఇందుకు గల కారణాలను నివేదిక రూపంలో సమర్పించాలని, వెంటనే ఇండ్ల పనులు ప్రారంభించాలని తెలిపారు. బేస్మెంట్, రూఫ్, స్లాబ్ లెవెల్ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ పనులలో పురోగతి సాధించాలని తెలిపారు. 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఏ ఒక్క అనర్హులు ఉండకూడదని, అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. గుడిసెలలో నివసించే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం అనేక దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల పేర్లను గ్రామ సభ నిర్వహించి తీర్మానాలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, మున్సిపాలిటీలలో రూఫ్ బలంగా ఉండి పైన స్లాబ్ వేసుకునే అర్హులైన వారిని గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్ రావు, మేనేజర్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ ఎ. ఈ.లు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ పకడ్బందీగా పూర్తి చేయాలి

✦ గర్భిణులు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు

✦ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశం

నిర్మల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడంతో పాటు గర్భిణులు, బాలింతలు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆర్సీఈవో సూచనల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్‌ను నిర్ణీత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఫారం6, 7, 8 దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని, పౌరసత్వ ధ్రువపత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలని తెలిపారు. అనంతరం అంకురం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులు, మిగతా 2లో..





# ఏజెన్సీ బంద్ సంపూర్ణం..

## - 75 శాతం స్థానిక రిజర్వేషన్ పునరుద్ధరించాలి- తుడుందెబ్బ నాయకుల డిమాండ్

**ఆసిఫాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు 75 శాతం స్థానిక రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ తుడుందెబ్బ ఆధ్వర్యంలో చేపట్టిన ఏజెన్సీ బంద్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ప్రశాంతంగా ముగిసింది. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్ నేతృత్వంలో ఆర్టీసీ డిపో వద్ద భారీ ధర్నా నిర్వహించి ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు జిల్లా కేంద్రంలోని మార్కెట్ సముదాయాలు, వ్యాపార సంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపాయి. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, డిఎడ్, బిఎడ్ కళాశాలల విద్యార్థులు కూడా బంద్‌కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పోలీస్ నియామక నోటిఫికేషన్లలో ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అమలులో ఉన్న 75 శాతం స్థానిక రిజర్వేషన్‌ను ప్రస్తుత నోటిఫికేషన్‌లో తొలగించి జనరల్ కేటగిరీగా మార్చడం వల్ల ఆదివాసీ నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే 75 శాతం స్థానిక రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నంబర్ 3 రద్దు, 1/70 చట్టం, పెసా చట్టాల అమలుపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించే ప్రత్యేక చట్టాలు, జీవోలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఆదివాసీ హక్కులకు భంగం కలిగించే చర్యలను సహించేది లేదని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ బంద్ కేవలం ప్రారంభం మాత్రమేనని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు కిన్నెర వెంకటేష్, మడపచి భీంరావు, కోట్నక రాంశావ్, జిల్లా కార్యదర్శి సిడాం నాగేష్, ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు సీడాం కైలాష్, తుడుందెబ్బ నాయకులు కొడప జగన్, అడ సోమేష్, మడవి పురుషోత్తం, కోట్నక వినేష్ ప్రశాంత్‌తో పాటు జిల్లా, మండల నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రాథమిక విద్యకు పునాది

### - మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్

**కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతో కీలకమని కాగజ్‌నగర్ మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పెట్రోల్ పంప్ పాఠశాల, కాగజ్‌నగర్‌లో ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ.. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో రిసోర్స్ పర్సన్లు వివరిస్తున్న బోధనా పద్ధతులు, విద్యా అంశాలను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా అవగాహన చేసుకుని తరగతి గదుల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన సాగిస్తూ, వారిలో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు తమ బోధనా అనుభవాలను పరస్పరం పంచుకోవడంతో పాటు, విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన కొత్త పద్ధతులను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశాల్లో చర్చించిన అంశాలను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా, తరగతి గదుల్లో అమలు చేసినప్పుడే వాటి ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో కె. శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ. ప్రమీల, ఎస్. వెంకట్రాజయ్య, శ్రీ పర్ష చంద్రశేఖర్, రిసోర్స్ పర్సన్లు రమేష్, జిత్తు నాయక్, సింహాచలం, శివానంద్‌తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**ఆసిఫాబాద్ టౌన్, ఆగష్టు 19, ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారు గాని పనులు ప్రారంభించడం లేదనే అంశంపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి వాగ్వాదానికి దిగిన వ్యాఖ్యలపై డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ స్పందించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, జిల్లా ఇన్చార్జి మంత్రిని దూషించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టిస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను ప్రజలకు అందిస్తే బిఆర్ఎస్ నాయకులు దూషిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం బడుగు బలహీన వర్గాల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక కార్యక్రమమని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇళ్ల కేటాయింపుల విషయంలో ఏవైనా అభ్యంతరాలు, అక్రమాలు ఉన్నట్లు భావిస్తే సంబంధిత అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. అయితే రాజకీయంగా ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం సరికాదన్నారు. జిల్లా అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, జిల్లా గ్రంథాల శాఖ చైర్మన్ అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గనుల మూసివేత ప్రభావిత ప్రాంతాలలో పరిరక్షణ చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలలో చేపడుతున్న గనుల మూసివేత సంబంధిత కార్యకలాపాలు, ప్రభావిత గ్రామాలలో సామాజిక అభివృద్ధి, ప్రజల ఉపాధి కల్పనకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్స్ ఎ.డి. జగన్మోహన్, పర్యవేక్షకులు మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పకడ్బందీగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శిశు మరణాల రేటును గత ఏడాదితో పోలిస్తే 50 శాతం తగ్గించడమే లక్ష్యంగా వైద్యాధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సంకల్ప్ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డీఎంహెచ్‌వో రాజేందర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపాల్ సింగ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపేది విద్య మాత్రమే

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో కళాశాలకు బోర్వెల్, బెంచీలు, తదితర వాటిని అందించి విద్యార్థులకు ఎంతో మేలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయలేదు

### - చెక్కుల పంపిణీలో జాప్యానికి ఎమ్మెల్యేనే కారణం కాదా?

### - బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్

**కెరమెరి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**



కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ ఖండించారు. ప్రభుత్వం ఈ పథకాలను కొనసాగిస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పథకాలను నిలిపివేశారంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇటీవల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు సంబంధించిన చెక్కులు కెరమెరి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చాయని ఆయన తెలిపారు. అయితే ఆ చెక్కులు సుమారు నెల రోజులపాటు కార్యాలయంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రోటోకాల్ పేరుతో చెక్కులను సకాలంలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా నిలిపివేసింది ఎమ్మెల్యే కాదా? అని ప్రశ్నించారు. చెక్కుల గడువు ముగిసే సమయానికి ఒకరోజు ముందు కెరమెరి కార్యాలయ సిబ్బంది హడావుడిగా లబ్ధిదారులకు వాటిని పంపిణీ చేశారని ఆరోపించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మరుసటి రోజు బ్యాంకులకు వెళ్లగా, వాటి ఎక్స్‌పైరీ తేదీ ముగిసిపోయిందంటూ బ్యాంకు సిబ్బంది తిరిగి పంపించారని తెలిపారు. దీంతో సుమారు 100 మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల చెక్కులను సకాలంలో పంపిణీ చేయకుండా, గడువు ముగిసేంత వరకు జాప్యం చేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఈ ఘటనకు బాధ్యత ఎవరిదో సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయలేదని, బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మహమ్మద్ సుజాయిత్ ఖాన్ మండిపడ్డారు. పథకాలపై తప్పుడు ప్రచారం చేయడం మానుకుని, లబ్ధిదారులకు ఎదురైన సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాథోడ్ శంకర్ నాయక్, మొహర్లే బాపురావు, గోగర్ల రాజయ్య, సిడాం జగన్నాథ్ రావు. దుర్గం దిలీప్ ,కోట్రంగే హనుమంతు, పిట్ల గిడ్డప్ప, చెల్ల దుర్గన్న, పెందుర్ వినేష్, కొమురం దేవేందర్, పొర్ల వెంకటేష్ , భూపేందర్, షేక్ మహమ్మద్, అయూబ్ ఖాన్, తదితరులు పాల్గోన్నారు.









ఫోటోగ్రాఫర్లను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**జన్నారం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

జన్నారం మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల గౌరవ అధ్యక్షులు కస్తూరి ప్రభాకర్ ఫోటోగ్రఫి జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ మాటల్లో చెప్పలేని కథనే ఒక్క ఫోటో చెబుతుందని అన్నారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతు వేణుగోపాల్, మండల అధ్యక్షులు దుమల్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఉపరపు శేఖర్, ఉప అధ్యక్షులు గుగ్లవాత్ వసంత్, సభ్యులు పవన్ చారి, మహేష్, సురేష్ ,రాజేందర్, నరేష్, శేఖర్, వెంకటేష్, సాయితేజ, అనిల్, రవి, రాకేష్, లక్షుఖ్యుణ్, ఫోటో, వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు.

**మంచిర్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త**

187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సీనియర్ ఫోటోగ్రాఫర్ జక్కుల రాజును ఘనంగా సన్మానించారు. గత రెండు దశాబ్దాలుగా కార్పొరేషన్ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను కెమెరా కంటితో చిత్రీకరిస్తూ అందిస్తున్న సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్ పుష్పగుచ్ఛంతో అభినందించగా, మున్సిపల్ సహాయ కమిషనర్ జి. రాజు శాలువాతో సత్కరించారు. సంస్థ పురోగతిని, ప్రజా కార్యక్రమాలను చిత్రాల రూపంలో భద్రపరుస్తూ జక్కుల రాజు చేస్తున్న సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**బెల్లంపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తిలక్ స్టేడియం నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశాలి భవన్‌లో కేక్ కట్ చేసి, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పరస్పరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగం సమాజంలోని ప్రతి ముఖ్యమైన ఘట్టాన్ని చిత్ర రూపంలో భద్రపరుస్తూ చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు. కెమెరా కంటితో క్షణాలను చిరస్థాయిగా నిలిపే ఫోటోగ్రాఫర్లకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల వేణు, ప్రధాన కార్యదర్శి గజెల్లీ రఘు, కోశాధికారి మడుపు విక్రమ్, గౌరవ అధ్యక్షులు కుంభాల రాజేష్, జిల్లా కార్యదర్శులు ఆకునూరి రాజ్‌కుమార్, రుకుం ప్రసాద్, గౌరవ సభ్యులు కాంపెల్లి విజయ్, పట్నం చక్రధర్, దుంద్ర మహేందర్, ఫోకస్ ప్రేమ్, నస్పూరి సందీప్, ధర్మేందర్, చింటూ, బాపన్న, వేణు, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఫోటోగ్రాఫర్లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ప్రతి ముఖ్యమైన సంఘటనను కెమెరాలో బంధించి వాటిని ప్రజలకు చేరవేయడంలో ఫోటోగ్రాఫర్లు అందిస్తున్న సేవలను గుర్తుచేశారు. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, కాలానికి సంబంధించిన జ్ఞాపకాలను, సామాజిక పరిణామాలను భవిష్యత్ తరాలకు భద్రపరిచే విలువైన కళ అని పేర్కొన్నారు. ఒక చిత్రం ఎన్నో విషయాలను మాటలకంటే ప్రభావవంతంగా ప్రజలకు తెలియజేయగలదని అన్నారు. ముఖ్యంగా వార్తా రంగంలో ఫోటోగ్రాఫర్లు సంఘటనలను ప్రత్యక్షంగా చిత్రీకరించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లను సత్కరించడం ద్వారా వారి సేవలకు గౌరవం కల్పించడంతో పాటు, ఫోటోగ్రఫీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు తమ ప్రతిభను మరింతగా అభివృద్ధి చేసుకుని సమాజానికి మరిన్ని విలువైన చిత్రాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అబ్దుల్ ఫయాజ్, లయన్ శంకర్, బోయిరే ప్రకాష్, ఫోటోగ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

**తాండూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఐబీలో బుధవారం ప్రపంచం ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెండాను సీనియర్ ఫోటో గ్రాఫర్, మండల గౌరవ అధ్యక్షుడు సబ్బని సమ్మయ్య ఎగురవేశారు. సీనియర్ ఫోటోగ్రాఫర్, మాజీ జెడ్పిటిసి సాలిగామ బానయ్య కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్లు సీనియర్ ఫోటో గ్రాఫర్ సమ్మయ్యను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు మేడిపల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శోభన్, కోశాధికారి రమేష్, ఫోటోగ్రాఫర్లు సబ్బని శ్రీనివాస్, మహంకాళి కృష్ణమూర్తి, షేక్ రజియోద్దీన్, షేక్ మోయిన్, పుప్పాల సురేష్, పెద్దబోయిన రవి, సుమన్, షారుఖ్, ప్రసాద్, బానేష్ సుధాకర్, కిరణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**జైనూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మయూర్ ఫోటో స్టూడియోలో ఆదివాసీ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా లూయిస్ దాగ్యురే, తెలంగాణ తల్లి, కొమురం భీం చిత్రపటాలకు స్థానిక సర్పంచ్ కొడప ప్రకాష్, సంఘం అధ్యక్షుడు మాధవరావు, అడా వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జెండాను ఆత్రం మాధవరావు ఆవిష్కరించారు. ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక దృక్పథంతో, తల్లిదండ్రులను కోల్పోయిన ఘుర్నూర్ గ్రామానికి చెందిన కనక భీంబాయి అనే అనాథ చిన్నారికి సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు దాదారావు, నాయకులు బంటి, బాబు, భాండు, అడా వెంకటేష్, ఆత్రం రాము, విద్యాసాగర్, మహేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఎగురవేస్తున్న సీనియర్ ఫోటో గ్రాఫర్, మండల గౌరవ అధ్యక్షుడు సబ్బని సమ్మయ్య





రాజును సన్మానిస్తున్న దృశ్యం



## నిర్మల్‌లో బీజేపీలోకి భారీ చేరికలు

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మందికి పైగా చేరిక

**నిర్మల్, ఆగస్టు 19, ప్రభాతవార్త**

నిర్మల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీకి మరింత బలం చేకూరింది. మున్నూరుకాపు మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు అడప పోశెట్టితో పాటు 30 మందికి పైగా యువకులు, నాయకులు బుధవారం బీజేపీలో చేరారు. బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కిషన్, అశోక్ వర్మ, మనోహర్ వర్మ, ఆనంద్, యువరాజ్, సాయి, ఆధుముల్ల నర్సయ్య, కందుల రాజేందర్, వేణు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలో క్రియాశీలంగా పని చేస్తామని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, బీజేపీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ కందుల హరీష్, మాజీ కౌన్సిలర్లు పోడెల్లి గణేష్, అకోజి కిషన్, నాయకులు డి. శ్రీనివాస్, కొండాజి శ్రావణ్, గురిజాల రాజు, వేణు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వేతన ఒప్పందంపై విప్లవ కార్మిక సంఘాల సమావేశం

## సింగరేణి లాభాలలో భారీ తగ్గుదలపై స్పష్టత ఇవ్వాలి - రూ.6,393 కోట్ల లాభాలు రూ.1,750 కోట్లకు ఎందుకు తగ్గాయి?

**బెల్లంపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 12వ వేతన ఒప్పందం, సింగరేణి సంస్థ లాభాల లెక్కలు, కార్మికులకు అందాల్సిన లాభాల వాటాపై సమావేశం నిర్వహించారు. సింగరేణి సంస్థ లాభాల లెక్కలపై కార్మికుల్లో, కార్మిక సంఘాల్లో అనేక సందేహాలు ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ రూ.6,393 కోట్లకు పైగా లాభాలు ఆర్జించినట్లు ప్రకటించిందని తెలిపారు. సంస్థ అభివృద్ధి, భవిష్యత్ పెట్టుబడుల కోసం రూ.4,034 కోట్లను కేటాయించిన అనంతరం మిగిలిన రూ.2,360 కోట్లలో 34 శాతం లాభాల వాటాగా కార్మికులకు సుమారు రూ.819 కోట్లను ప్రకటించినట్లు వివరించారు. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంస్థ లాభాలు సుమారు రూ.1,750 కోట్లకు తగ్గినట్లు వార్తలు రావడంతో కార్మిక వర్గంలో తీవ్ర చర్చ మొదలైందన్నారు. అసలు సింగరేణి లాభాలు ఎందుకు తగ్గాయి? ఉత్పత్తి, డిస్పాచ్‌లు, అమ్మకాల ఆదాయం, ఉత్పత్తి వ్యయాలు, వేతన భారం లేదా ఇతర ఖర్చుల్లో ఎలాంటి మార్పులు జరిగాయి? అనే అంశాలపై యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం లాభాల మొత్తాన్ని మాత్రమే చూసి నిర్ణయానికి రావడం సరైనది కాదని, బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్‌లు, అమ్మకాలు, విద్యుత్ రంగ పరిస్థితులు, వేతనాలు, ఉత్పత్తి వ్యయాలు, భవిష్యత్ ప్రాజెక్టులకు కేటాయింపులు వంటి అనేక అంశాలు సంస్థ లాభాలపై ప్రభావం చూపుతాయని నాయకులు పేర్కొన్నారు. రూ.6,393 కోట్ల నుంచి రూ.1,750 కోట్లకు తగ్గుదల అంటే సంస్థ సంపాదన మొత్తం అంతే స్థాయిలో పడిపోయిందని అర్థం కాదని స్పష్టం చేశారు. ఏ మొత్తాన్ని స్థూల లాభంగా, ఏ మొత్తాన్ని నికర లాభంగా, భవిష్యత్ పెట్టుబడులు, ఇతర కేటాయింపులు చేసిన తర్వాత ఎంత మొత్తాన్ని లాభంగా చూపుతున్నారనే అంశాలపై సంస్థ ఆడిట్ చేసిన పూర్తి ఆర్థిక నివేదిక ఆధారంగా స్పష్టత రావాలని అన్నారు.




2024-25లో సింగరేణి సంస్థ 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు సంస్థ పనితీరు నివేదికలో పేర్కొన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025-26లో లాభాలు తగ్గడానికి బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్‌లు, అమ్మకాల ఆదాయం, ఉత్పత్తి వ్యయాలు తదితర అంశాల్లో ఎలాంటి మార్పులు జరిగాయో కార్మిక వర్గానికి పూర్తిగా తెలియజేయాలని డిమాండ్ చేశారు.

### కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లు...

రూ.6,393 కోట్ల లాభాల నుంచి ఏయే ఖర్చులు, కేటాయింపులు మినహాయించారో వివరించాలి, రూ.1,750 కోట్ల లాభాల లెక్క ఎలా వచ్చిందో పూర్తి వివరాలు వెల్లడించాలి, సంస్థ అభివృద్ధి, భవిష్యత్ ప్రాజెక్టుల కోసం ఎంత మొత్తాన్ని కేటాయించారో ప్రకటించాలి, బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్‌లు, అమ్మకాల ఆదాయంలో ఎంత మార్పు వచ్చిందో స్పష్టం చేయాలి, కార్మికులకు లాభాల వాటాను ఏ లాభాల ప్రాతిపదికన నిర్ణయిస్తున్నారో వెల్లడించాలి, పూర్తి ఆడిట్ చేసిన ఆర్థిక లెక్కలను కార్మిక వర్గానికి, కార్మిక సంఘాలకు అందుబాటులో ఉంచాలి. సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి, లాభాల తగ్గుదల, కార్మికుల లాభాల వాటాపై ఎటువంటి సందేహాలకు తావు లేకుండా యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే పూర్తి వివరాలతో స్పష్టత ఇవ్వాలని విప్లవ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఎం. పోచమల్లు ఏఐఎఫ్టియు, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మా వీధికి నీళ్లు మాత్రం రావా..?

## - మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం ఖాళీ బిందెలతో 28వ వార్డు హనుమాన్ బస్తీ ప్రజల నిరసన

**బెల్లంపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ 28వ వార్డు ప్రజలు మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా తమ గల్లీకి మాత్రం మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ సౌకర్యం కల్పించకపోవడం పట్ల బస్తీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలు మాట్లాడుతూ ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, వన్‌టౌన్ వెనుక భాగంలో ఉన్న తమ గల్లీకి మాత్రం ఇప్పటివరకు పైప్‌లైన్ వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రాంతాన్ని మాత్రమే చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. గతంలో పైప్‌లైన్ ఏర్పాటు కోసం గల్లీలో తవ్వకాలు చేసి పనులు పూర్తి చేయకుండా వదిలివేయడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, ఇతర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, చివరకు తవ్విన గుంతలను కూడా తమ సొంత డబ్బులతో పూడ్చుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 28వ వార్డు హనుమాన్ బస్తీ ప్రజల సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తమ గల్లీలోనే కాకుండా మున్సిపల్ కార్యాలయం ముందు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు కూడా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పెద్ద ఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో నిరసనలో పాల్గొని తమ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పసులేటి వెంకటేష్, చేను విజయ, మాటేటి రాజ్యలక్ష్మి, మాటేటి రాధా, పసులేటి రాధ, ముద్రకోళ్ల రాజవ్వ, ముద్రకోళ్ల లావణ్య, ఖమ్మం భూదేవి, నాగిశెట్టి రాణి, నాగిశెట్టి రమా, ఇప్పకాయల రాజేశ్వరి, కలగనూరి సరిత, మాటేటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత మస్టర్లు పూర్తి చేయకపోతే ఉద్యోగం నుంచి తొలగింపు

## - ఆర్.కె 7 గనిలో గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

**నస్పూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త**



ఉద్యోగులు నిర్దేశిత మస్టర్లు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగం నుంచి డిస్మిస్ తప్పదని శ్రీరాంపూర్ ఏరియా ఆర్.కె 7 గని మేనేజర్ తిరుపతి హెచ్చరించారు. గత ఏడు నెలల్లో కనీసం 105 మస్టర్లు పూర్తి చేయని 120 మంది ఉద్యోగులను గుర్తించి, బుధవారం గని ప్రాంగణంలో వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. హాజరైన దాదాపు 70 మంది ఉద్యోగుల గైర్హాజరు కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే మూడు నెలల్లో ప్రతి నెలా తప్పనిసరిగా 20 మస్టర్లకు పైగా డ్యూటీలు చేస్తామని ఉద్యోగుల నుంచి హామీ పత్రాలపై సంతకాలు తీసుకున్నారు. క్రమం తప్పకుండా విధులకు హాజరవుతూ సంస్థ అభ్యున్నతికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, సంక్షేమ అధికారి సంతన్, పిట్ సెక్రటరీ సారయ్య పాల్గొన్నారు.




ధర్నా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎఫ్ సభ్యులు

# పదో తరగతి ఫీజుల పేరుతో దోపిడీ వద్దు!

## - ప్రజాపాలనలో ఫీజుల బాదుడు ఎందుకు?

## - విద్యార్థులపై భారాన్ని తగ్గించాలి

**మంచిర్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మంచిర్యాల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం పాఠశాలల్లో ఉచిత విద్య అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ, పదో తరగతి విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం సరికాదని రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల నుంచి పరీక్షా ఫీజుల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపడం అన్యాయమన్నారు. విద్యార్థుల నుంచి నిర్ణీత ఫీజు మాత్రమే వసూలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గుంట ప్రణయ్‌ను సత్కరిస్తున్న ట్రస్మా నాయకులు

# ట్రస్మాలోకి ఆశ్రమ్ పాఠశాల ప్రిన్సిపాల్ గుంట ప్రణయ్

## - ప్రైవేటు పాఠశాలల ఐక్యత అభినందనీయం: రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి

**నస్పూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మంచిర్యాల పట్టణంలోని శ్రీ జెన్ నెక్స్ట్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ట్రస్మా కార్యవర్గ సమావేశంలో నస్పూర్ ఆశ్రమ్ పాఠశాల ప్రిన్సిపాల్ గుంట ప్రణయ్ సంఘంలో చేరారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి ఆయనను శాలువాతో సత్కరించి సంఘంలోకి సాదరంగా ఆహ్వానించారు. మంచిర్యాల జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం ఒకే తాటిపైకి రావడం శుభపరిణామమని రాజేంద్రపాణి పేర్కొన్నారు. విద్యా ప్రమాణాల పెంపునకు, ప్రైవేటు విద్యాసంస్థల హక్కుల పరిరక్షణకు ట్రస్మా ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కోశాధికారి దండ రామకృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, నస్పూర్ మండల ప్రెసిడెంట్ రామకృష్ణ, సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి అంబాల రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అమన్ ప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు మంచిర్యాల మండల ప్రెసిడెంట్ జూలీ ఫేఖర్, కోశాధికారి మానస, ప్రతినిధులు మమత, తిరుపతి, వివేక్ తదితరులు హాజరయ్యారు.

# పత్తి ఉత్పాదకత పెంపుపై రైతులకు అవగాహన కార్యక్రమం

**జన్నారం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

జన్నారం మండలం ధర్మారం గ్రామంలో మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కార్యక్రమంపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సరైన ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ చర్యలు మరియు పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఏవో వీరన్న పత్తి ఉత్పాదకత పెంపు, పంటలో సమతుల్య ఎరువుల వినియోగం, శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా పత్తిలో ఎకరాకు అధిక దిగుబడితో పాటు నాణ్యమైన పత్తి ఉత్పత్తి సాధించేందుకు ప్రభుత్వం సూచించిన సాంకేతిక పద్ధతులను రైతులు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇవో లవన్ కృష్ణ, ధర్మారం గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల అభివృద్ధికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలో గల ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన నిర్వహణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల గిరిజన పిల్లల భవిష్యత్తును బంగారుమయంగా మార్చే విద్యాలయమని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుండి ఎక్కువగా ఉన్నారని, స్టేట్ సిలబస్ నుండి సి.బి.ఎస్.ఈ. సిలబస్ కు మారి క్రమంలో కొంత ఇబ్బంది ఉంటుందని, విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో వారికి అర్థమయ్యే రీతిలో బోధించి ఆంగ్లంలో పట్టు సాధించేలా నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా అధ్యాపకులు పర్యవేక్షించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు అందుతున్న బోధన పై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులకు మాతృభాష నుండి ఆంగ్ల మాధ్యమానికి సులభంగా మారేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, నిరంతరంగా హాజరు పర్యవేక్షించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యాలయంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తరగతిలో విద్యార్థికి అనారోగ్యం ఉండి, చదువుపై దృష్టి సారించలేకపోతున్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని తెలిపారు. విద్యాలయం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, విద్యాలయ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తాండూర్‌లో ఏజెన్సీ బంద్ ను పర్యవేక్షించిన ఆదివాసి సంఘాలు నాయకులు

## తాండూర్‌లో ఏజెన్సీ బంద్ విజయవంతం

**తాండూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ బంద్ పిలుపులో భాగంగా బుధవారం తాండూర్ మండలంలోని ఐబిలో బంద్‌విజయవంతంగా ముగిసింది. వ్యాపారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసి బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ నాయకులు బంద్ ను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఉద్యోగాల్లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ యువతకు 75 శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్న వ్యాపారులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మణికుమార్, మండల అధ్యక్షులు యపాల సమ్మయ్య, మంచిర్యాల జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు కుర్సెంగ బాపురావు, జిల్లా కార్యదర్శి అరికిల శంకర్, మండల గౌరవ అధ్యక్షులు అల్లకొండ భీమయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుర్స ప్రవీణ్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పసుల ధర్మయ్య మండల నాయకులు మండిగ చిన్నయ్య, మండిగ జగదీష్, మేడి రాజు, మండిగ పోశెట్టి, చింటూ, తదితరులు పాల్గొన్నారు.





ఫోటోగ్రాఫర్లను సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**తాండూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాండూర్ మండలానికి చెందిన ఫోటో, అండ్ వీడియో గ్రాఫర్లను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ తెలంగాణ లైయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు మద్దికుంట రామచందర్, కార్యదర్శి తాటిపాముల సాంబమూర్తి, కోశాధికారి గందె రాజన్న, రీజియన్ చైర్మన్ బాపురెడ్డి, క్యాబినెట్ మెంబర్స్ రౌతు వెంకటేశం, క్లబ్ ప్రతినిధులు దేవరకొండ రాజయ్య, మండల ఫోటో.అండ్ వీడియో గ్రాఫర్స్, తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్‌లో ఏజెన్సీ బంద్ సంపూర్ణం

**పోలీసు ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తుడుం దెబ్బ డిమాండ్**

**జైనూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

పోలీసు శాఖ పోస్టుల భర్తీలో గిరిజన నిరుద్యోగులకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తుడుం దెబ్బ బుధవారం ఇచ్చిన ఏజెన్సీ బంద్ పిలుపు ప్రశాంతంగా, సంపూర్ణంగా ముగిసింది. బంద్‌కు మండలంలోని వ్యాపారులు, విద్యాసంస్థల నిర్వాహకులు పూర్తి స్థాయిలో సహకరించారు. వాణిజ్య సంస్థలు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేసి గిరిజన నిరుద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జైనూర్ సీఐ రమేష్ పర్యవేక్షణలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ సంఘం ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.





## మండల విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ కమిటీ ఎన్నిక

**విహెచ్‌పీ సారంగాపూర్ ప్రఖండ అధ్యక్షుడిగా ఇర్గదిండ్ల సత్యం**

**సారంగాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

సారంగాపూర్ మండలంలో విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ) ప్రఖండ కమిటీ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. విహెచ్‌పీ జిల్లా కార్యదర్శి మూర్తి ప్రభు, ఇందూర్ విభాగ్ ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ పతికె రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పిడి రవి, నగర కార్యదర్శి జెట్టి నరేందర్ పర్యవేక్షణలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విహెచ్‌పీ సారంగాపూర్ ప్రఖండ అధ్యక్షుడిగా ఇర్గదిండ్ల సత్యం, ఉపాధ్యక్షుడిగా దోడ భోజన్న, ప్రధాన కార్యదర్శిగా మండాజి అరుణ్ చారి ఎన్నికయ్యారు. భజరంగ్‌దళ్ సంయోజక్‌గా గాంధారి రవి తేజ చారి, సహ సంయోజక్‌గా ఉడుత నవీన్, కోశాధికారిగా సామల భూమేష్, గోరక్షక్‌గా గుంజి సాయి కిరణ్, ధర్మ ప్రసార ప్రముఖ్‌గా బింగి రంజిత్, సత్సంగ్ ప్రముఖ్‌గా గుంటుకు నవీన్, సామాజిక సమరసత ప్రముఖ్‌గా పిల్లి గంగేశ్వర్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జాం గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న, ఉప సర్పంచ్ అయిర కృష్ణ రెడ్డి, వార్డు సభ్యుడు పిల్లి సంతోష్, సీనియర్ నాయకుడు మునిమన్కల లక్ష్మణ్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిసి, ఎస్సి, ఎస్టీ మండల కన్వీనర్‌గా అల్లాడి నర్సయ్య

**- ఘ్యనంగా సన్మానించిన స్థానిక నాయకులు**

**సారంగాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



సారంగాపూర్ మండలంలోని జాం గ్రామానికి చెందిన అల్లాడి నర్సయ్య బిసి, ఎస్సి, ఎస్టీ మండల కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక నాయకులు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అల్లాడి నర్సయ్య ఈ పదవిలో మరెన్నో ఉన్నతమైన బాధ్యతలు చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో అన్ని సంఘాలు మరింత బలోపేతమై, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడెపు మహేందర్, తిరుమల చారి, పంచ శిల్పి విశ్వబ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి గాదే గోవర్ధన్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



జిల్లాలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి, లైంగిక సంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో పాలనాధికారి ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నాగేంద్ర, ఇతర వైద్యాధికారులతో కలిసి ప్రచార గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో లైంగిక సంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వ్యాధులపై ఏవైనా సందేహాలు, ప్రమాద అవకాశం, వ్యాధి తెలుసుకొనేందుకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో 75 రిజర్వేషన్ కోసం బంద్

**తుడుం దెబ్బ పిలుపుతో ఏజెన్సీలో ప్రశాంతంగా కొనసాగిన బంద్**

**కెరమెరి, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో గిరిజనులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తుడుం దెబ్బ ఇచ్చిన బంద్ పిలుప ప్రశాంతంగా కొనసాగింది. బుధవారం మండల కేంద్రంలో వ్యాపార సముదాయాలు, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా మూతపడి బంద్‌కు సంపూర్ణ మద్దతు పలికాయి. గిరిజన యువతకు పోలీస్ ఉద్యోగ నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు ఏజెన్సీ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచాలని కోరారు. బంద్ నేపథ్యంలో ప్రధాన కూడళ్లు, వ్యాపార ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. దుకాణాలు మూతపడగా, ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా బంద్‌కు సంఘీభావం ప్రకటించాయి. దీంతో సాధారణ జనజీవనంపై స్వల్ప ప్రభావం కనిపించింది. బంద్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.







# తేలికపాటి వర్షానికే బురదమయమైన డబుల్ రోడ్డు

## తీవ్ర అవస్థలు పడుతున్న వాహనదారులు

**దహెగాం, ఆగష్టు 19,ప్రభాతవార్త :**

దహెగాం మండలంలోని రవాణా వ్యవస్థ అస్తవ్యాస్తంగా తయారైంది. చదారిచ్రదం వెంటాడుతోంది. కొన్ని రోడ్లు గుంతల మయం, బురదమయం కాగజ్ నగర్ నుండి దహెగాం మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు మంజూరు కాగా కాగజ్ నగర్ నుండి కొత్మీర్ గ్రామం వరకు రోడ్డు ను పూర్తి చేశారు. కొత్మీర్ గ్రామం నుండి దహెగాం మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు పనులను వర్షాకాలం ముందు మొదలు పెట్టారు. కొత్మీర్ గ్రామం నుండి పెసరికుంట వరకు ఉన్న రోడ్డు ను తొలగించి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించారు. అప్పటికే వర్షాకాలం ప్రారంభమైంది. కాంట్రాక్టర్ మట్టి పోసి వదిలేశారు. వర్షాలు పడడంతో డబుల్ రోడ్డు మొత్తం బురదమాయమోతుంది. దహెగాం నుండి కాగజ్ నగర్ కు ప్రధాన రహదారి కావడంతో ఈ రోడ్డు పై నుండి నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పాఠశాలలో చదివే బడి పిల్లలు ప్రతి రోజు వెళ్లాల్సిందే నిత్యం ప్రయాణ పోరాటం చేస్తున్నారు. ద్విచక్ర వాహనం లో బురద ఇరుక్కపోయి బండి ఎటు కదలలేని పరిస్థితి ఆటోలు బురదలో ఇరుక్కుపోవడం ప్రభుత్వ అధికారులు బడి పిల్లలు సమయానికి వెళ్లలేక పోతున్నారు. వర్షాకాలం అని తెలిసి కూడా కాంట్రాక్టరు పనులు ప్రారంభించిన మట్టి పోసి వదిలేసాడని ప్రయాణం చేయాలంటేనే భయమేస్తుందని చాలా ఇబ్బందులకు గురౌతున్నామని పలువురు వాహనదారులు, ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కంకర వేయించి రవాణా సౌకర్యం కల్పించాలని ప్రజలు, వాహనదారులు వేడుకుంటున్నారు.





## మైనారిటీల అభ్యున్నతికి 4 శాతం రిజర్వేషన్లు

### - ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డులు అందజేసిన ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్

**ఆదిలాబాద్, ఆగష్టు 19, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు అమలు చేస్తున్న 4 శాతం రిజర్వేషన్ల వల్ల లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ముహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఎంజీఐటీ అకాడమీ ఆదిలాబాద్, హైదరాబాద్ శ్రీ చైతన్య కళాశాల సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక విద్యా పురస్కారాల కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీట్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులతో పాటు టెట్, డీఎస్సీ, పీజీ పరీక్షలలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం షబ్బీర్ మాట్లాడుతూ.. విద్యార్థుల విజయం వెనుక వారి కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 12 సంవత్సరాలుగా బోధనా రంగంలో విశేష సేవలందిస్తున్న ఎంజీఐటీ అకాడమీ డైరెక్టర్ ముహమ్మద్ ముజాహిద్‌కు ఖిఉత్తమ అధ్యాపకుడిఖి అవార్డును ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముజాహిద్ (పత్తి ముజ్జు), మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, అబ్దుల్ ఖదీర్, విద్యాసంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్రం రఘునందన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### - వృద్ధాశ్రమంలో అన్నదానం, శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నిర్మల్, ఆగష్టు 19, ప్రభాతవార్త:**

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) వైస్ చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎర్రం రఘునందన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లోని డిఓవిఇఐపిఓపి వృద్ధాశ్రమంలో నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సహకార రంగంలోనూ, రైతుల సంక్షేమం కోసం రఘునందన్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం తనపై అభిమానం చూపి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, శ్రేయోభిలాషులకు రఘునందన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేశం రమేష్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, సర్పంచులు సింగం వెంకటరాజు, బూసి ముత్యం, సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచులు కేశం శ్రీనివాస్, దాబా లస్మన్న, నాయకులు బుర్రి మహేష్, మల్లేష్, సురేష్ రెడ్డి, ముత్తన్న పాల్గొన్నారు.






## షణ్ముఖ అగ్రిటెక్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సమావేశం

**దహెగాం, ఆగష్టు 19,ప్రభాతవార్త :**

దహెగాం మండలంలోని బీబ్రా గ్రామంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సూక్ష్మ పోషకాల వినియోగం ఎరువుల సమర్ధ వినియోగం పురుగుల నివారణ పై రైతులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలలో అవసరమైన పోషకాలు పంట అవసరాలకు అనుగుణంగా సరైన మోతదులో ఎరువులను వినియోగించాలని రసం పీల్చే పురుగులు పింక్ బోల్ వార్మ్ వంటి ప్రధాన సమస్యలు ముందుగా గుర్తుంచి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని నష్టాన్ని తగ్గించి అధిక దిగుబడులు సాధించాలని సమతుల్య ఎరువుల వినియోగం సరైన పంట యాజమాన్యం పద్ధతులు పురుగుల నియంత్రణ ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ సైంటిస్ట్ డాక్టర్ శశిధర్ సీనియర్ రిజినల్ మేనేజర్ గుండ్ల స్వామి స్థానిక డీలర్లు బండ కార్తీక్, ఎల్కరీ బావాజీ, ఎ ఎస్ ఎం రవికాంత్ రాకేష్, సేల్స్ ఆఫీసర్ మేకల సంతోష్, డెవలప్మెంట్ ఆఫీసర్ శివతేజ, ఎం ప్రశాంత్, హరీష్, ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు




ఎంఈఓ ఆఫీస్‌లో సీసీఓ ప్రశాంత్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

## మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దు

### - ఎంఈఓ ఆఫీస్ ముందు కార్మికుల ధర్నా

**తాండూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం కోరారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం (ఎంఈఓ ఆఫీస్ ) ముందు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గత 25 ఏళ్లుగా కొనసాగిస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. టిఫిన్స్, మధ్యాహ్న భోజనం సామాగ్రిని పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేస్తే టిఫిన్, మధ్యాహ్న భోజనాన్ని కార్మికులు విద్యార్థులకు వండి పెడతారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తేకొన్నివేల కార్మిక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను యధావిధిగా కొనసాగించి, కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ కార్యాలయంలోని సీసీఓ ప్రశాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రెడ్డి మల్లక్క, గడ్డం హనుమక్క, జైనేని లక్ష్మి, కోట రాధా, రామగిరి వరలక్ష్మి, దుర్గం లక్ష్మి, నాగమ్మ, దాసరి లక్ష్మి, జాడి సుశీల, దుర్గం నాగలక్ష్మి, ఊరడి సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మట్కా నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బెజ్జూర్ఆగస్టు 19,ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండల కేంద్రంలోని గోల్కొండ కాలనీకి చెందిన ఆన్లైన్ మట్కా నిర్వహిస్తున్న వ్యక్తిని మంగళవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్ఐ సర్తాజ్ పాషా తెలిపారు. సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆన్లైన్ మట్కా నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించామని, ఈ విచారణలో ఆన్లైన్ మట్కా నిర్వహిస్తున్నట్లు తేలిందని అన్నారు. గోల్కొండకు చెందిన మెరుగు అంజన్న ఇన్స్టాగ్రామ్ ఐడి, ఫేస్బుక్ ఐడి ద్వారా ఆన్లైన్ మట్కా నంబర్లు ప్రచారం చేస్తూ, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, 2వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలోని రూ. 4వేలను సీజ్ చేసి, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.